## క్లుప్తంగా

### కాళికాంబాదేవికి ప్రత్యేక పూజలు


వెండి కవచం అలంకరణలో అమ్మవారు

నంద్యాల(వ్యవసాయం): శ్రావణ మాసం చివరి శుక్ర వారం కావడంతో స్థానిక కాళికాంబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తెల్లవా రుజామునే పంచా మృతాభిషేకాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా వెండి కవచంతో అలం కరించారు. ఒడి బియ్యం పోసి మహామంగళ హారతులు ఇచ్చారు. సాయంత్రం శ్రీకాళి మాత సేవా సమాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయంలో పల్లకీ సేవ నిర్వహించి అన్నప్ర సాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆరవేటి వాసు, ఈఓ లక్ష్మీనారా యణ, అర్చకులు రాఘవేంద్ర, సుబ్బాచారి, విజయ్‌కుమార్, లక్ష్మీదేవి, నర సింహ తదిత రులు పాల్గొన్నారు. అదే విధంగా ఆలయంలో గోవుకు ప్రత్యేక పూజలు చేశారు.

### పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని పీఎస్సీ, కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ అధ్యక్షతన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాం ధ్ర కో ఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్ర వారం వర్షా కాలంలో పరిశుభ్రతపై విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ మాట్లా డుతూ వర్షా కాలంలో వచ్చే రోగాలు, ఇబ్బం దులను విద్యార్థులకు వివరించారు. ముఖ్యం గా పచ్చదనం పెంపు, పరిశుభ్రతకు ప్రాధాన్య మివ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయానంద్, వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాసులు, వెంక టేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

దొర్నిపాడు: ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని డబ్ల్యూ కొత్తపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ఉసేని సూచించారు. ఈ సందర్భంగా చాకరాజువేముల గ్రామంలో శుక్రవారం ఇంటింటా ఫీవర్ సర్వే, ఫ్రైడే–డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లవద్ద పాత్రల్లో, ట్యూబుల్లో నీటి నిల్వలను తొలగించాల న్నారు. వీటిని దోమలు ఆవాసాలుగా మార్చు కొని వివిధ వ్యాధులు సంక్రమించేలా చేస్తాయ న్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఎంపీహెచ్ఈఓ బాబయ్య, ఎంఎల్‌హె చ్‌పీ షకీలా, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ


కరెన్సీ నోట్లతో పరమేశ్వరి అలంకరణ దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని నూనె పల్లె అమ్మవారి శాలలో శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని కరెన్సీ నోట్లతో అలం కరించారు. ఉదయమే అమ్మవారికి సుప్రభాత సేవ, పంచామత అభిషేకాలు నిర్వహించి రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.500తో అమ్మవారిని, గర్భాలయాలను అలంకరించారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి, మహా మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య యువ జన సంఘం నాయకులు మాట్లాడుతూ రూ.6.50 లక్షలతో అలంకరించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో కళావతి, రాజేశ్వరి, జ్యోష్న, కొత్త కళ్యాణి, సంధ్య సౌజన్య, సుదర్శన్ శెట్టి, శేఖర్, వరప్రసాద్, సుబ్బయ్య, రజినీకాం త్, రఘువీర్ పాల్గొన్నారు.

### యువకుడి అదృశ్యం

వెల్దుర్తి:మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన దేశపోగు రమేశ్ (33) కనిపించడం లేదని తండ్రి నారాయణ శుక్రవారం స్థానిక పోలీ స్‌స్టేషన్‌ను ఆశ్ర యించాడు. ఈనెల 21న బైక్‌పై కర్నూలుకు వెళ్లి వస్తా నని వెళ్లి తిరిగి రాలేదని, పలు చోట్ల వెదికినా ఫలితం లేకపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రమేశ్ భార్య చనిపోగా అతనిపై కేసు పెండింగ్‌లో ఉంది. గ్రామం నుంచి వెళ్లిననాటి నుంచి అతని ఫోన్ సైతం స్విచ్ఛాఫ్ వ స్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

# దివ్యాంగులపై కక్ష కట్టి..

**100 శాతం వైకల్యం ఉన్నా..**



ఈమె పేరు జయమ్మ. ఉయ్యాలవాడ మం డలం కాకరవాడ గ్రామం. 2002 సంవత్స రంలో 100 శాతం దివ్యాంగురాలుగా సదరం సర్టిఫికెట్ పొందింది. అప్పటి నుం చి ప్రభుత్వం నుంచి పింఛన్ అందుకుం టోంది. ఈమెకు రెండు కళ్లు పుట్టుకతోనే లేవు. పింఛనే కుటుంబానికి ఎంతో ఆసరా. అయితే, హఠాత్తుగా పింఛన్ తొల గించినట్లు నోటీసు రావడంతో ఆందోళన చెందుతోంది. ప్రతి నెల రూ. 6000 పిం ఛన్ అందేది. సర్కార్ రీ వెరిఫికేషన్ పేరుతో అర్హత లేదని నిర్ధారించిందని వాపోతోంది.

**ఎలా బతకాలో..**



ఈ చిత్రంలో కనిపిస్తున్న కుమారి అనూషది ఉయ్యాలవాడ మం డలం రూపనగుడి గ్రామం. ఈమె మానసిక వ్యాధితో బాధపడుతోం ది. 92 శాతం మానసిక వికలాం గత్వం వున్నట్లు సదరం సర్టిఫికెట్ ఉంది. 2011 నుంచి పింఛన్ పొం దుతూ వుంది. ప్రస్తుతం రీ వెరిపికే షన్‌లో అర్హత లేదని అధికారులు నోటీసులు అందజేశారు. ప్రతి నెల వచ్చే పింఛన్ రూ. 6 వేలతో అసు పత్రి ఖర్చులు, మాత్రలకు వినియోగించుకునేది. ఇప్పుడు నా పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తోంది.

**మంచానికే పరిమితం**



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి హరివరం గ్రామానికి చెందిన దేవర శెట్టి బాలపుల్లయ్య. ఇతను మూర్ఛ( పక్షవాతం)వ్యాధిగ్రస్తుడు. మంచా నికే పరిమితమై జీవిస్తున్నాడు. గతం లో రూ. 15 వేలు పింఛన్ వచ్చేది. కూటమి సర్కారు వెరిఫికేషన్ పేరుతో రూ. 9 వేలు తగ్గించింది. దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థి తి. ఇప్పటి వరకు ప్రభుత్వం అందజేసే పింఛన్ తమకు ఆసుపత్రి ఖర్చులు, మందులకు ఉపయోగపడేదని, ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కావడం లేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు.



● ఇక్కడ చిత్రంలో కనిపిస్తున్న దివ్యాం గుడు పెద్ద ముడియం మహేష్ దొర్నిపాడులో నివాసం ఉంటు న్నాడు. ఇతనికి పోలియో కారణం గా రెండు కాళ్లు, ఒక చెయ్యి చచ్చుప డ్డాయి. ఎక్కడికైనా వెళ్లాలన్నా నడవ లేడు. ఎవరో ఒకరి సాయం తప్పని సరిగా తీసుకోవాల్సిందే. గతంలో ఈ అబ్బాయికి 50 శాతం వైకల్యం ఉండటంతో రూ.6000 పింఛన్ వస్తుండేది. ప్రస్తుతం రీ వెరిఫికేషన్‌లో 40 శాతం కంటే తక్కువగా రావడంతో పింఛన్ కోల్పోయాడు. పింఛన్ అప్పీలు కోసం సోమవారం బాబాయ్ సాయంతో ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన బాలుడు తన నోటి కాడి కూడు లాగేశారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.



● ఇక్కడ చిత్రం లో కనిపిస్తున్న వ్యక్తిపేరు ముల్లా అబ్దుల్ కరీం. ఈయన చాకరా జువేలము గ్రామంలో నివాసం ఉంటు న్నాడు. ఈయ నకు అప్పట్లో వైద్యులు పక్ష వాతం కింద 90 శాతం వైకల్యం చూపిస్తూ ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. పూర్తిగా మంచానికే పరిమితం అయిన ఆయనకు కూటమి అధికారంలోకి రాగానే రూ.15వేలు పింఛన్ సొమ్ము అందించే ది. ప్రస్తుతం రీ వెరిఫికేషన్‌లో 60 శాతం మాత్రమే వైకల్యం ఉందని రూ.6000 పిం ఛన్‌కు మార్చారు.

● అనర్హత ముసుగుతో అర్హుల పింఛన్ల తొలగింపు
● నోటికాడి కూడు లాగేసిందంటూ సర్కారుపై దివ్యాంగుల ఆగ్రహం
● పునరుద్ధరణ కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణ
● ఆదుకోవాలని విజ్ఞప్తి



ఉయ్యాలవాడలో తమకు న్యాయం చేయాలని ఎంపీడీఓను అభ్యర్థిస్తున్న వికలాంగులు, అప్పీల్ కోసం ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన దివ్యాంగులు

దొర్నిపాడు/ఉయ్యాలవాడ: ఎన్నో ఏళ్లుగా పొం దుతున్న వికలాంగుల పింఛన్లు తొలగించడంపై బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం కునుకు వీడి మా వైకల్యం వైపు ఓసారి చూడాలంటూ వేడుకుంటున్నారు. పింఛన్ల రీ వెరిఫికేషన్ పేరుతో సర్కారు దివ్యాంగు లపై కక్ష కట్టింది. పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవిస్తున్న వారిపై కనికరం లేకుండా వ్యవహరి స్తోంది. ఫలితంగా అప్పీలు చేసుకునేందుకు ఎం పీడీఓ కార్యాలయం చుట్టు ప్రదక్షణలు చేస్తు న్నారు. దొర్నిపాడు మండలంలో 457 పింఛన్లకు గాను ఇప్పటి వరకు 102 పింఛన్లు తొలగిం చారు.ఉయ్యాలవాడ మండలంలో 238 మంది దివ్యాంగులు వుండగా, వెరిఫికేషన్ పేరుతో ఇప్పటి వరకు 36 మందికి పైగా దివ్యాంగులకు పింఛన్ రద్దు చేస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, చెప్పాపెట్టకుండా పిం ఛన్‌ను కూటమి ప్రభుత్వం తొలగించడంతో రెండుమూడురోజులుగా వివిధ గ్రామాలకు చెం దిన దివ్యాంగులు మండల పరిషత్ కార్యాలయా నికి చేరుకొని దరఖాస్తులు పూర్తి చేసి అధికారులు అందజేస్తున్నారు.వస్తున్న పింఛన్‌ను తొలగించి మాకెందుకు ఇన్ని కష్టాలు పెడుతున్నారని వాపో తున్నారు. లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే విడతల వారీగా దివ్యాంగులు మళ్లీ రీవెరిఫికేషన్‌కు హాజరు కావాలి. వైద్యులు పరీక్షలు చేశాక వైకల్యాన్ని నిర్ధారిస్తారు. 40 శాతం కంటే తక్కువగా ఉంటే పింఛన్ మంజూరు కాదు. ప్రస్తుతం తొలగించిన వాళ్లలో ఎక్కువ భాగం అర్హత ఉన్న వారి పేర్లు గల్లంతయ్యాయి. గతంలో వైద్యులే పరిశీలించి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారని ఇప్పుడు కొత్తగా ఈపరీక్షలు ఎందుకని దివ్యాంగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

**పింఛన్ తగ్గించారు**



ఈమె పేరు పక్కీర పెద్దమున్ని. బోడెమ్మ నూరు గ్రామం. పక్షపాతం తో కాళ్లు, చేతులు పని చేయడం లేదు. ఈమెకు ప్రతి నెల రూ. 15 వేలు పింఛన్ వచ్చేది. ప్రస్తుతం వెరిపికేష న్‌లో రూ. 6 వేలకు ప్రభుత్వం తగ్గించింది. భర్త కూడా వృద్ధుడు కావడంతో ఏం పనులు చేయలేడు. సర్కారు అందించే పింఛనే ఆధా రం. ఇప్పుడు వైకల్యాం తక్కువగా ఉందని తగ్గించడంతో దిక్కుతోచడం లేదు. తిరిగి రూ. 15 వేలు పింఛన్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటుంది.

**వైకల్యం తక్కువ చూపించి..**



ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి హరివరం గ్రామా నికి చెందిన నడిపి మదార్ సాహెబ్. 90 శాతం వికలాంగత్వం ఉంది. కూటమి ప్రభుత్వం కక్ష కట్టడంతో పింఛన్ మొత్తం తగ్గింది. వైకల్యం ఉన్న కూడా రీ వెరిపికేషన్ పేరుతో తక్కువ చూపించారు. తర్వాత పింఛన్‌ను రూ. 15 వేల నుంచి రూ. 6 వేలకు తగ్గిం చారు. దివ్యాంగుల బతుకులతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని బాధితుడు వాపోతున్నాడు.

## మొక్కజొన్నలో పోషకధాతు లోపాలు


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): ఇటీవల కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న పంటలో పోషకధాతు లోపాలు కనిపిం చినట్లు ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త శివరామకృష్ణ తెలి పారు. ఆర్ఏఆర్ఎస్ దత్తత గ్రామమైన నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో మొక్కజొన్న, శాస్త్రవేత్తల బృందం శుక్రవారం వరిపంటలను పరిశీ లించింది. ఈ సందర్భంగా మొక్కజొన్నలో నీరు నిలిచి పోషక ధాతు లోపాలు కనిపించాయన్నారు. శివరామకృష్ణ మాట్లాడుతూ పోషక ధాతు లోపానికి ఎకరానికి 30 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్‌ను పొలంలో చల్లాలన్నారు. 19:19:19 మూడు గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త అశోక్‌కుమార్, ఇషాపర్వీన్, రైతులు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలపై అధికారుల తనిఖీలు


తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): యూరియా నిల్వలపై రెవెన్యూ, పోలీసు, లేబర్, పశుసంవర్ధక శాఖ అధికారులు పట్టణంలోని నంది డెయిరీ ప్రొడక్ట్స్, మంజుశ్రీ టెక్నో ప్యాక్స్, మార్క్‌ఫెడ్ పశువుల దాణా, మిశ్రమ కర్మాగారాల్లో శుక్రవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ప్రసా దరావు ఆధ్వర్యంలో ఆర్ఐ ప్రసాద్, ఏఎస్ఐ హుసే న్, పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మార్గరేట్‌ల బృందం తనిఖీలు చేపట్టగా పాల ఉత్పత్తులు, ప్లాస్టిక్, పశువుల దాణాలకు ఉపయోగించే వివిధ రకాల ముడి సరుకులను పరి శీలించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో యూరియా నిల్వలు ఉన్నట్లు కనపడలేదని ఏఓ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆళ్లగడ్డ: రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తి కోలుకోలేక మృతిచెందాడు. పట్టణంలోని బొరుగుల బట్టి వీధికి చెందిన లక్ష్మీనారాయణ (30) అనే వ్యక్తి ఈ నెల 17వ తేదీ మోటార్ సైకిల్‌పై వెళ్తూ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై అదుపు తప్పి కిం ద పడ్డాడు. ఈ ఘటనలో తలకు గాయమై రక్తం కారినా చిన్న గాయమే కదా అని చికిత్స చేయిం చుకోకుండా ఇంటికి వెళ్లి పోయాడు. ప్రమాదం జరి గిన మూడు రోజుల తరువాత ఈ నెల 20వ తేదీ ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు తలలో రక్తం గడ్డకట్టుకు పోయిందని మెరుగైన చికిత్స కోసం కర్నూలు వైద్య శాలకు రెఫర్ చేశారు. అయితే , కర్నూలులో చికత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కోలుకోలేక 21వ తేదీ రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ద్వార శుక్రవారం ఫిర్యాదు అందుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతు డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు


మాయలూరులో ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

ఉయ్యాలవాడ : ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి శ్రీని వాసులురెడ్డి ఎరువులు, క్రిమి సంహారక విక్రయదా రులను హెచ్చరించారు. మండలంలోని మాయ లూరు గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణాలను శుక్ర వారం తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లు, బిలుబుక్స్, నిల్వలు, ఈ పాస్ మిషన్లో స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండల పరిధిలో ఎరువులు, క్రిమి సంహారక పురుగు మందులు డీలర్లు ప్రభుత్వం నిర్ణ యించిన ధరలకే రైతులకు అందించాలన్నారు. ఎరువుల కొరత లేదన్నారు. యూరియా 440 మెట్రిక్ టన్నులకు ఇండెంట్ ప్రభుత్వానికి పంపగా ఇప్పటి వరకు 220 టన్నులు సరఫరా అయింద న్నారు. 1200 మెట్రిక్ టన్నులు డీఏపీ, 1200 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువుల కోసం జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరిగింద న్నారు. ఎరువుల కొరతపై రైతులు ఫిర్యాదు చేస్తే వారికి అవసరమైన ఎరువులు రైతు సేవా, సహకార పరపతి సంఘాల ద్వారా అందజేస్తామని ఏఓ వెల్లడించారు.

## ఆవులను రోడ్లపై వదలొద్దు


రుద్రవరంలో దండోరా వేయిస్తున్న మేజర్ పంచాయతీ కార్యదర్శి

రుద్రవరం: దేవుళ్ల పేరుతో వదిలిన ఆవులను యజమానులు తమ సంరక్షణలోకి తీసుకోవాలని రుద్రవరం మేజర్‌పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ సూచించారు. ఆవులు, దున్నలు రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లి రైతులు సాగుచేసిన వరి, మినుము, మొక్కజొన్న వంటి పైర్లను ఆహారంగా తినడంతో పాటు ధ్వంసం చేస్తున్నాయని ఫిర్యాదులు అందా యన్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం మేజర్ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో దండోరా వేయిం చి దేవుళ్ల పేర్లతో ఇష్టాను సారంగా ఆవులను రోడ్లపై వదలొద్దని, దీని వల్ల వాహనాల రాకపోకలకు అం తరాయం కలుగుతుందని చెప్పారు. యజమా నులు స్పందించకపోతే జరిమానాతో పాటు చట్ట పర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

శిరివెళ్ల: డిగ్రీ మొదటి సంవత్సరం కోర్సు అడ్మి షన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యర్రగుం ట్ల జీటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇంద్రావతి శుక్రవారం తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్లో దరఖా స్తులు చేసుకోవచ్చన్నారు. రుద్రవరం, ఆళ్లగడ్డ, గోస్పాడు మండలాల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణుల యిన వారు వెంటను దరఖాస్తులు చేసుకోవాల న్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 200, బీసీ విద్యార్థులకు రూ. 300, ఇతరులకు రూ. 400 అడ్మిషన్ ఫీజు ఉంటుందన్నారు. కళాశాలలో చేరే విద్యార్థులకు ఆసక్తి గల కోర్సులు, జీకే సెంటర్, కంప్యూటర్ ల్యాబ్, ఎన్ఎస్ఎస్‌సీ యూనిట్ కల దన్నారు. అనుభజ్ఞులయిన అధ్యాపకులతో బోధన జరుగుతుందన్నారు.

### సచివాలయ కార్యదర్శులకు పదోన్నతులు

శిరివెళ్ల: మండలంలోని గ్రామ సచివాలయ కార్యదర్శులకు పదోన్నతులు వచ్చాయని ఇన్ చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసశర్మ శుక్రవారం తెలిపారు. స్థానిక 3వ సచివాలయ కార్యదర్శి అశోక్ 5 వ గ్రేడ్ నుంచి 4వ గ్రేడ్ కార్యదర్శిగా పదోన్నతి పొంది దొర్నిపాడు మండలం అర్జునా పురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమి తులయ్యారు. గోవిందపల్లె 2 సచివాలయ కార్య దర్శి శ్రీనివాసులు మహానంది మండలం మసీ దుపురానికి, గుండంపాడు కార్యదర్శి వెంకటరా యుడు కామినేనిపల్లెకు, యర్రగుంట్ల 2వ సచి వాలయ కార్యదర్శి రామసుబ్బారెడ్డి గోస్పాడు మండలం తేలపురికి పదోన్నతిపై బదిలీ అయ్యారు, గోవిందపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గోస్పాడు మండలం దీబగుంట్ల కార్యదర్శి భాస్కరావు బదిలీపై విధుల్లో చేరినట్లు ఎంపీడీఓ వెల్లడించాఘ.

### పంచాయతీ కార్యదర్శులు రాక

దొర్నిపాడు: మండలానికి నూతన గ్రామ పం చాయతీ కార్యదర్శులు గ్రేడ్–5 నుంచి గ్రేడ్–4గా పదోన్నతి పొంది బదిలీపై వచ్చినట్లు ఎంపీడీఓ సావిత్రి శుక్రవారం తెలిపారు. బ్రహ్మానందరెడ్డి అమ్మిరెడ్డినగరం నుంచి రామచంద్రాపురం, అశో క్‌కుమార్ శిరివెళ్ల నుంచి అర్జునాపురం, గోపాల్ రుద్రవరం నుంచి డబ్ల్యూ కొత్తపల్లె, చిన్నహుసేన్ ఉయ్యాలవాడ మండలం పుచ్చకాయలపల్లె నుం చి కొండాపురం, విజయ్‌కాంత్ బనగానపల్లె నుంచి గుండుపాపలకు బదిలీపై వస్తున్నట్లు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. వీరి రాకతో మండలంలో గ్రామ పం చాయతీ కార్యదర్శుల కొరత తీరుతుందన్నారు.

### తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

నంద్యాల(అర్బన్): జిల్లాలో తొలగించిన పింఛన్లను తక్షణమే పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ నం ద్యాల పార్లమెంట్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహయా దవ్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సంక్షే మం, అభివృద్ధిని పక్కనబెట్టి దివ్యాంగులు, వృ ద్ధుల పింఛన్ల తొలగింపే ఎజెండాగా ముందుకెళ్తుం దని విమర్శించారు. స్థానిక కార్యాలయంలో శుక్ర వారం ఆయన ముఖ్యనేతలతో సమావేశం నిర్వ హించి మాట్లాడారు. దివ్యాంగులపై కక్ష కట్టినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రీ వెరిఫికేషన్ క్యాంపుల ద్వారా పెన్షన్లను తొలగించడం అన్యాయమని, తొలగించిన పింఛన్లను పునరుద్ధరించకపోతే ఆం దోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగలింగం, బాలస్వామి, రామాంజనేయులు, తది తరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ అభివృద్ధికి చర్యలు


ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా

సాక్షి ఎఫెక్ట్

ఆళ్లగడ్డ: మండల కేంద్ర చాగలమర్రిలోని రూరల్ ఆర్టీసీ బస్టాండ్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేం దుకు చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా అన్నారు. చాగలమర్రి ఆర్టీసీ బస్టాండ్‌లో లోపించిన సదుపాయాలపై ఈ నెల 20వ తేదీన 'ఆర్టీ'చీ' బస్టాండ్' అని శీర్షికన సాక్షి ప్రచురించిన కథ నంపై ఆమె స్పందించారు. శుక్రవారం బస్టాండ్‌ను తనిఖీ చేసి అక్కడ నెలకొన్న సమస్యలను చూసి ప్రయాణికులతో మాట్లాడారు. త్వరలో బస్టాండు ఆవ రణలో పూర్తి స్థాయి సౌకర్యాలతో పాటు బస్సులు లోపలికి వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఆమె వెంట సూపరింటెండెంట్ ఏఎస్ఎన్ రాయుడు, డీఎం నాగరాజు సిబ్బం ది ఉన్నారు

## పొలానికి వెళ్లి ..నాట్లు వేసి


పొలంలో వరి నాట్లు వేస్తున్న విద్యార్థులు

ఉయ్యాలవాడ : తరగతి గదుల్లో రోజు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు పొలం బాట పట్టారు. వ్యవసాయంపై ఆసక్తి కల్పించడంతో పాటు పంట సాగు తదితర విషయాలపై మోడల్ స్కూల్ విద్యా ర్థులకు అవగాహన కల్పించేందుకు పాఠశాల ప్రిన్సి పాల్ శ్రీనివాసులురెడ్డి, అధ్యాపక బృందం, అగ్రి కల్చర్ ట్రైనర్ హుస్సేన్, మండల వ్యవసాయా ధికారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం వారిని పొలానికి తీసుకెళ్లారు. వరి నాట్లు వేసే విధానం, ఉల్లి నాట్లలో మెలకువలను వ్యవసాయాధికారి విద్యార్థులకు వివ రించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగులో సాంకేతికత, ఉల్లిపాయ సాగులో విత్తనం నాటడం నుంచి కోత దాక జరిగే ప్రక్రియలను తెలి యజేశారు.

### వివాహితపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నం

నంద్యాల: రైలు దిగి ఇంటికి వెళ్తున్న మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. త్రీటౌన్ సీఐ కంబగిరి రాముడు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం అర్ధరాత్రి ఓ మహిళ తన పాపతో కలిసి గుంతకల్లు నుంచి నంద్యాల రైల్వే స్టేషన్‌కు వచ్చిం ది. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లేందుకు ఆటో మాట్లాడుకుంది. వైఎస్సార్‌నగర్‌కు చెందిన సమర సింహం అనే ఆటో డ్రైవర్ బస్టాండ్‌కు తీసుకెళ్లకుం డా మార్గమధ్యలో దారి మళ్లించి మహిళపై అత్యా చార యత్నానికి ప్రయత్నించాడు. ఆమె గట్టిగా కేకలు వేసి అతని నుంచి తప్పించుకొని నంద్యాల త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధి తురాలి ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

## స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవాలి


మాట్లాడుతున్న సీఐ వంశీధర్

నంద్యాల(న్యూటౌన్): ఆపదలో తమను తాము రక్షించుకునేందుకు విద్యార్థినులు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవాలని మహిళా పోలీసు స్టేషన్ సీఐ జయరాం సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థి నులకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మహి ళలు సమస్య ఏదైనా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మద్దయ్య, మహిళా పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ వంశీధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రామకృ ష్ణ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైంపై విద్యార్థులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల భద్రత, యూపీఐ, నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డుల లావాదేవీల గురించి వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రగతిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ విజయాకాంత్, లలితాసరస్వతి, మురళీధర్, తదిత రులు పాల్గొన్నారు.

### వీధి కుక్కలను నియంత్రించాలి


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన ఎస్‌డీపీఐ నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని, వీటిని నియంత్రించి ప్రజలను రక్షించాలని ఎస్‌డీపీఐ ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మున్సి పల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సం దర్భంగా ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నియోజ కవర్గంలోని ఏ వీధిలో చూసినా కుక్కలు అధిక సం ఖ్యలో కనిపిస్తున్నాయన్నారు. ఇవి చిన్నారులు, వృ ద్ధులపై విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నా పాలకులు,మునిసిపల్ అధికారులు పట్టించుకోవ టం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు అబ్దు ల్‌కలామ్, సుల్తాన్, హనీఫ్, మాజీద్‌ఖాన్ తదిత రులు పాల్గొన్నారు.